TELTEL/12233

మన

# ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 38 ఆదివారం, డిసెంబర్ 01 2024 , పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600



● రైతుల కష్టాలు ఏంటో నాకు తెలుసు ● పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు ● పాలమూరు జిల్లాలో రైతు పండుగ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

# పాలమూరు గడ్డ రైతుల వేదిక

**మహబూబ్‌నగర్, నవంబర్ 30:** దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. దొరల గడీలను కూల్చి వేసి రాష్ట్రంలో మార్పు రావాలని 2023 నవంబర్ 30న ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. **నాకు ఈ అవకాశం వస్తుందని ఏనాడు అనుకోలేదు...** తాను వనపర్తిలో చదువుతున్నప్పుడు ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నానని చెప్పారు. అయితే ఈ అవకాశం తనకు వస్తుందని అనుకోలేదు అని అన్నారు. సరిగ్గా 70 ఏళ్ల తర్వాత బూర్గుల రామకృష్ణారావు తర్వాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లిని వదిలి తెలంగాణ సీఎం అయ్యాడు అని రేవవత్ రెడ్డి అన్నారు. **కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి..** పదేళ్లలో రైతులకు బీఆర్ఎస్ ఏం చేసిందో మాకంటే మీకే బాగా తెలుసని సీఎం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి వేసుకుంటే ఉరే అని కేసీఆర్ అన్నారని కానీ మా ప్రభుత్వంలో వరి పండిస్తే రూ.500 బోనస్ ఇస్తున్నామని.. ఇది చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో పిడుగులు పడుతున్నాయన్నారు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టారని.. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు వివరాలు 2లో

## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం



**హైదరాబాద్,నవంబర్ 30 :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. వివరాలు 2లో

ఎంపీ హోదాలో వయనాడ్‌కు వెళ్లిన

## ప్రియాంకా గాంధీ

● ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**తిరువనంతాపురం,నవంబర్ 30:** ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగు పెట్టా రు. రెండు రోజుల క్రితం ఎంపీగా వివరాలు 2లో

విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు

## గురుకుల బాట

● గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు ● నాణ్యమైన భోజనం అందకపోవడంతో రోడ్లపైకి విద్యార్థులు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, నవంబర్ 30:** గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట కార్యక్రమం చేపట్టామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖను తెలంగాణ ప్రజలు గతంలోనే తిరస్కరించారని చెప్పారు. మహిళలపై చేసిన వివరాలు 2లో




## ప్రాణాంతక వైరస్‌లు స్వైర విహారం

● హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్

● చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్‌రోజుకు 100పైగా కేసులు నమోదు ● న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు


అంతరిక్ష రంగంలోనూ

## స్టార్టప్‌లదే జోరు

● భారత్ గణనీయమైన పురోగతి

● 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించాం

● ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి



**న్యూఢిల్లీ,నవంబర్ 30 :** భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను వివరాలు 2లో

మెట్రో ప్రయాణికులకు

## భారీ శుభవార్త

● శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..

● నేటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు




అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని

## ద్రవంతో దాడి

పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా దాడి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు




317 జీవోపై ప్రభుత్వం

## కీలక నిర్ణయం



**హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణలో జీవో 317 కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రేవంత్ సర్కారు త్వరలోనే శుభవార్త చెప్పే అవకాశం ఉంది. ఈ జీవో అమలుతో ఇబ్బందులకు గురైన భార్యా భర్తలు, మ్యూచువల్, అనారోగ్య కారణాలున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైలుపై సీఎం రేవంత్ సంతకం చేసినట్టు సమాచారం. 317 జీవోపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ సబ్ కమిటీ మ్యూచు వల్, హెల్త్ గ్రౌండ్, స్పౌజ్ వివరాలు 2లో

## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. 20 వరకు దరఖాస్తులు స్వీకరిం చింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

## ఎంపీ హెూదాలో వయనాడ్‌కు వెళ్లిన ప్రియాంకాగాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఎంపీ హెూదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.

## మల్కాజ్గిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా బండి రాజు

**శుభాకాంక్షలు తెలియజేసిన గణేష్ చారి ప్రవీణ్ కుమార్**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి** మల్కాజ్గిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బండి రాజు జనగామ డిగ్రీ కాలేజ్ లో పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న డాక్టర్ బండి రాజు గారికి వారు ఇంతకుముందు పనిచేసిన




మల్కాజ్గిరి డిగ్రీ కాలేజ్ నందు ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొంది ఈరోజు ఉదయం ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రుల సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించినారు. కాలేజీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసిన ప్రవీణ్ కుమార్ గణేష్ చారి.

## పాలమూరు గడ్డ రైతుల వేదిక

(మొదటి పేజీ తరువాయి)

వారు కట్టిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్క నీరు రాలేదు అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ చాలా స్ట్రాంగ్‌గా ఉన్నాయి.కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. ఏడాది లోపే 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశామని తెలిపారు. రైతులకు ఉచిత కరెంటు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. **బీఆర్ఎస్ అభివృద్ధిని అడ్డుకుంటుంది..** పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా బీఆర్ఎస్ అడ్డుకుంటుందని ఆరోపించారు. గతంలో ఎంపీగా ఉండి కెసిఆర్ మహబూబ్నగర్ జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లేనన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగ్గచర్ల రైతులకు సూచించారు.జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో భూసేకరణ చేయకుంటే నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవా అని అన్నారు. అప్పుడు కూడా ఇలాగే అడ్డుకొని అధికారులను కొడితే పరిస్థితి ఏంటో ఒకసారి ఊహించుకోండి అని తెలిపారు. **బీఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలి..** బీఆర్ఎస్ నమ్మితే నష్టపోయేది మనమే వారి మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు అని చెప్పారు. నష్టపరిహారం ఎక్కువ ఇచ్చేందుకైనా సిద్ధంగా ఉన్నాం. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు.ఇంటికో ఉద్యోగం వస్తే ఆ కుటుంబం తలరాత మారుతుందని అన్నారు. పాలమూరు ప్రజలకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ఈ జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు గురుకుల బాట

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేండ్ల సర్వీస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లో వచ్చానని చెప్పారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని సురేఖ చెప్పారని, ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను విధ్వంసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఇది రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర అన్నారు. సీఎం రేవంత్ నయా దేశ్‌ముఖ్ అని దుయ్యబట్టారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో చదివేవాళ్లంతా పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలని తెలిపారు. రేవంత్ రక్తంలో అణువణువునా ఆధిపత్య భావజాలం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య దక్కకుండా కుట్రలు చేస్తున్నారు. అందుకే విద్యా శాఖ, సంక్షేమ శాఖలను తన దగ్గర పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో 11 నెలల్లోనే 860 మంది విద్యార్థులు దవాఖానల పాలయ్యారు. 48 మంది విద్యార్థులు చనిపోగా, 23 మంది స్టూడెంట్స్ ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని రోపించారు. సీఎం సొంత జిల్లాలోని స్కూల్‌లో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు సమీక్ష చేయలేదన్నారు. అధికార మదంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గురుకులాలు బాగుంటే తాము ప్రశ్నించే అవసరం ఏముందన్నారు. కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా గురుకులాల బాట నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను ధ్వంసం చేయొద్దు. బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దన్నారు. తాము పనిలో పోటీపడేవాళ్లమని, పైరవీల కోసం కాదన్నారు. అప్పుడు గురుకులాల్లో సీట్లు దొరకలేదని, ఇప్పుడు 40 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మంత్రి కొండా సురేఖ ఆరోపణలు దుర్మార్గంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బృందాలు విద్యాసంస్థల్లో అధ్యయనం చేస్తాయి. 33 జిల్లాల్లోని అన్ని విద్యాలయాల్లో అధ్యం చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకునేందుకు పోరాడుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బృందాలకు ప్రజలు సహకరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి విభాగం అనేక పోరాటాలు చేసిందని, ఇప్పుడు దీక్షా దివస్ స్ఫూర్తితో విద్యాలయాల రక్షణకు పోరాడుతామన్నారు.

## ప్రాణాంతక వైరస్‌లు స్వైర విహారం

- **హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్**
- **చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్**
- **రోజుకు 100పైగా కేసులు నమోదు**
- **న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు**



**హైదరాబాద్, నవంబర్ 30:** గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడించిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ విభాగంలో 30-40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది. వీరిలో కొంతమందికి హెచ్ఎఫ్ఎన్‌సీ ), వెంటిలేటర్ చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియర్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్‌ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0-5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.

## 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ట్రాన్స్‌ఫర్లు జరపాలని కొన్ని రోజుల కిందట ప్రాథమికంగా నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి పంపగా.. శుక్రవారమే దాన్ని ఆమోదించినట్టు తెలుస్తోంది. అతి త్వరలోనే దీనిపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఇటీవల సచివాలయంలో ఉపసంఘం సమావేశమైంది. స్థానికత ప్రకారం ఉద్యోగుల కేటాయింపుపై సుదీర్ఘంగా చర్చించింది. న్యాయ వివాదాలకు తావు లేకుండా కేటాయింపు జరగాలని అభిప్రాయపడింది. స్థానికతకు అవరోధంగా ఉన్న క్లాజ్‌లపై మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్‌బాబు 3 గంటలకుపైగా న్యాయ నిపుణులతో చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహా ఇటీవల అందజేశారు. అంతకుముందు పలు దఫాలుగా సబ్ కమిటీ భేటీ అయ్యింది. ఆయా సందర్భంగా.. 317 జీవో కారణంగా నష్టపోయిన వారి వివరాలు మాత్రమే గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. దీంతో వివిధ శాఖల నుంచి వివరాలు అందాయి.

## అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

(మొదటి పేజీ తరువాయి)

కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ US డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ KSUM విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశం అంతరిక్షంలో తన కార్యకలాపాలను ఇంటర్-ప్లానెటరీ అన్వేషణకు విస్తరించడంతో, భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్ , భారత అంతరిక్ష కేంద్రం వంటి భవిష్యత్ ప్రాజెక్టులు కూడా ISRO, ప్రైవేట్-రంగం మధ్య సహకార ప్రయత్నాలుగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, జియోస్పేషియల్ సొల్యూషన్స్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్ వంటి మరెన్నో రూపకల్పన, ప్రయోగాలలో ప్రైవేట్ రంగ ప్రమేయానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామని, అంతరిక్ష రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని సోమనాథ్ పేర్కొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

- **పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా దాడి**
- **నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**హైదరాబాద్, నవంబర్ 30:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది.ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం.

# పిడిఎస్ యు ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతం




**నేరేడుచర్ల,నవంబర్ 30 (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** ప్రభుత్వ విద్యాసంస్థలలో కలుషిత ఆహారం,విద్యార్థుల మరణాలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ సందర్భంగా శనివారం నేరేడుచర్ల పట్టణంలో పిడిఎస్ యు అధ్వర్యంలో పాఠశాలల బంద్ నిర్వహించారు.సందర్భంగా పీడీఎస్ యు జిల్లా నాయకుడు రెడ్డిపల్లి వినయ్ మాట్లాడుతూ కలుషిత ఆహారం వల్ల విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి లేకుండా విద్యావ్యవస్థ ఎలా నడుస్తుందన్నారు.గురుకుల, సంక్షేమ హాస్టల్లు,జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు.ఒకే ఉన్నత పాఠశాలలో మూడు సార్లు ఆహారం కలుషితం అయినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. గురుకులల్లో నాణ్యతలేని ఆహారం కారణంగా విద్యార్థులు చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. హాస్టల్లో మౌలిక సౌకర్యాలు లేవన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే మంత్రులు,ఎమ్మెల్యేల ఇండ్లను విద్యార్థులతో ముట్టడిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో భార్గవ్,జ్యోతి బాబు,రాంప్రసాద్,సైదా, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# దిర్శించర్ల హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం



**నేరేడుచర్ల,నవంబర్ 30 (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**మండలంలోని దిర్శించర్ల హైస్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవంలో కలెక్టర్ గా డి.ప్రణవి, డీఈవో గా లక్ష్మీ తేజశ్రీ, హెడ్మాస్టర్ గా శ్రీవల్లి,విద్యార్థులు ఒక రోజు అధికారులు, ఉపాధ్యాయులుగా బాధ్యతలను నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు పుట్లూరి సత్యనారాయణ రెడ్డి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. శ్రీదేవి వల్లూరి శ్రీనివాసరావు, జూకూరి శ్రీనివాస్, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎన్.విజయకుమార్, బి.శ్రీనివాస్, నూర్జహాన్, సైదాబీ, నెల్సన్, ఇందిరా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల** పరిధిలోని రాజీవ్ రహదారి ప్రక్కన గల మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల మరియు జూనియర్ కళాశాల(గొల్లపల్లి)ను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు.ఈ గురుకులం భవనం అద్దె భవనంలో నిర్వహిస్తున్నట్లు ఇందులో 500 మంది విద్యార్థులు చదువుతున్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్ కి తెలిపారు.కిచెన్ షెడ్ ను పరిశీలించారు. కిచెన్ కూరగాయలను మరియు స్టోర్ గదిలో బియ్యం పప్పులు ఇతర వంట సామాగ్రి పాడవకుండా సెప్టి మెదడ్స్ పాటించాలని సూచించారు. కాలం చెల్లిన సరుకులు మరియు బియ్యం నాణ్యత లో ఎలాంటి రాజి పడవద్దని తెలిపారు. ఎట్టి పరిస్థితిలో మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అలాగే విద్యార్థులకు రుచికరంగా వండాలని సిబ్బందికి తెలిపారు. సాయంత్రం స్నాక్స్ లో భాగంగా అటుకులను రూచి చుశారు. అన్నం కూరగాయలు మరియు మెను ప్రకారం మంసాహారం కూడా అందించాలని తెలిపారు. వంటలో ఎలాంటి పోరపాట్లు రాకుండా వంట సిబ్బందికి విద్యార్థులకు భోజనం మరియు చదువు విషయంలో ఎలాంటి చిన్న సమస్య ఎదురైన వెంటనే పరిష్కారించాలని ప్రిన్సిపాల్ ఇతర అధికారులను ఆదేశించారు.

# నిరుపేద దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం కాంగ్రెస్ నాయకులు



**మన ప్రజా ప్రతినిధి కొండపాక :** మండల కేంద్రానికి చెందిన జాలిగామ మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ నిరుపేద దళిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు, పాడే మోసి అంత్యక్రియలో పాల్గొన్నారు. అనంతరం తన సోదరుడు కొమ్ము మల్లేశం సహకారంతో అంత్యక్రియలకు ఖర్చు కోసం 13 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, అలాగే కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని విజయకుమార్ అన్నారు.

# క్రమశిక్షణ,నిజాయితీతో విధులు నిర్వర్తించి ఉన్నత స్థాయికి చేరాలి




**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా** భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయం అంకితభావంతో ప్రజలకు సేవలందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలిలి తొమ్మిది నెలలు ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకొని జిల్లాకు కేటాయించబడిన 78 మంది పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్ తో సమావేశమైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తొమ్మిది నెలల పాటు బేసిక్ ట్రైనింగ్ ను పూర్తి చేసుకొని జిల్లాలో విధులను నిర్వర్తించడానికి కేటాయించబడిన 78 మంది కానిస్టేబుల్ ఆఫీసర్స్ తో ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమయ్యారు.ఇందులో 28 మంది సివిల్ కానిస్టేబుళ్ళు (పురుషులు),17 మంది ఉమేన్ కానిస్టేబుళ్ళు,25 మంది ఏఆర్ కానిస్టేబుళ్ళు(పురుషులు),08 మంది ఏఆర్ ఉమేన్ కానిస్టేబుళ్ళు మొత్తం 78 మంది రిపోర్ట్ చేయడం జరిగింది.వీరితో సమావేశమైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ,నిజాయితీతో విధులు నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అంకితభావంతో ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజలలో పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంపొందించాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంచుకొని సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉంటూ,ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ బాధ్యతగా తమకు కేటాయించిన విధులను నిర్వర్తించాలని తెలిపారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు.కష్టపడి సాధించిన ఉద్యోగంలో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకొని ఉన్నత స్థాయికి చేరాలని తెలియజేసారు.ప్రస్తుతం పోలీస్ శాఖలో వినియోగిస్తున్న సాంకేతికతపై అవగాహన పెంచుకుని దానికనుణంగా పనిచేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రత స్కీమ్




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా** ఎస్పీ కార్యాలయం సూర్యాపేట
భద్రత ప్రమాద భీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ విభాగం నందు సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి ఆకాలంగా మరణించడం జరిగినది. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా 8 లక్షల రూపాయల చెక్కును శనివారం రోజు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయం నందు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసటగా ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమం నందు అధనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏవో మంజు భార్గవి, పోలీసు సమంఘం సెక్రెటరీ వెంకన్న, సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ ఆఫీసర్లను సన్మానించిన పోలీస్ కమిషనర్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు
1) ఎన్ నాగేశ్వరరావు ఎ ఎస్ ఐ 2) పి. క్రిష్ణయ్య, ఏ ఆర్ ఎస్ ఐ 3) జి. సూర్యారావు, ఏ ఆర్ ఎస్ ఐఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, ఆర్ ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ జానీమియా, పంతులు పాల్గొన్నారు.

# సమాజం పట్ల ప్రతి ఒక్కరూ.. భాధ్యతతో పనిచేయాలి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం జిల్లాకు ఎంపికై తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చెసుకొని ఖమ్మం కమిషనరేట్ కు రిపోర్ట్ చేసిన159 మంది సివిల్ ,ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లతో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ....విద్యవంతులైన మీరందరూ చక్కని నిర్ణయంతో పోలీస్ శాఖను ఎంచుకొని సేవ చేసేందుకు పోలీస్ ఉద్యోగంలో చేరి తొమ్మిది నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకొని.. విధుల్లో చేరుతున్న కానిస్టేబుళ్లకు ముందుగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నేరాల నియంత్రణ కోసం ప్రస్తుత పరిస్థితులలో అనేక సవాల్ పోలీసుల ముందు వున్నాయని గతంలో కంటే భిన్నంగా పోలిసింగ్ లో చాల మార్పులు వచ్చాయని అన్నారు. అందుకు అనుగుణంగా శిక్షణలో తర్ఫీదు పొంది వచ్చిన ట్రైనీ కానిస్టేబుళు సమర్థవంతంగా ఎదుర్కోనేందుకు సిద్ధంగా వుండాలని అన్నారు.
ముఖ్యంగా పోలీస్ శాఖలో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. విధినిర్వహణలో ధైర్యంగా, నీతి నిజాయితీగా వ్యవహరించాలని అన్నారు. శిక్షణ సమయంలో



అలవర్చుకున్న క్రమశిక్షణను రాబోయే రోజుల్లో కూడా అనుసరించాలని సూచించారు.అప్పగించిన భాధ్యతలు ఎలాంటి ఆరోపణలు లేకుండా సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భగం కలగకుండా ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది మంచి ప్రవర్తనను కలిగి ప్రజలకు సేవలందించాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అకాంక్షించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%ఢ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ సాంబరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన ప్రారంభించిన ప్రభుత్వ విప్




**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ, 30 ,నవంబర్**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారితో కలసి ప్రారంభించారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన వంట మిత్ర,వాష్ భేష్, ఉత కర్ర ప్రోజెక్టుల ను పరిశీలించి రూపొందించిన విద్యార్థులను అభినందించారు

# గణిత ప్రతిభా పాటవ పరీక్షలలో మర్లపాడు విద్యార్థినికి ప్రథమ బహుమతి!




**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 30.** డిసెంబర్ 22 న శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జరగనున్న జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా వేంసూరు మండల గణిత ప్రతిభాపాటవ పరీక్ష శుక్రవారం వేంసూరులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.అట్టి గణిత పోటీలలో మండల పరిధిలోని మర్లపాడు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బాల్ద సహస్ర మండల స్థాయిలో ప్రథమ బహుమతిని గెలుచుకోగా శనివారం అందజేశారు. ఉపాధ్యాయులు అభినందించారు.విజయానికి కారణమైన పాఠశాల ప్రధానోపాధ్యాయుల ను,ఉపాధ్యాయులను తల్లితండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో:- సత్యనారాయణ,రవి,పుల్లా చారి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి లో శారీరిక ఆరోగ్యం పై అవగాహన,ఆరోగ్య సమస్యలకు వ్యాయామం పరిష్కారం,దేహ దారుఢ్య విజేతలకు సత్కారం

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 30.**" ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సూక్తి అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని, వ్యాయామం ఒక దిన చర్యగా భావించాలని దేహ దారుఢ్య శిక్షకులు కంచేటి కోటేశ్వరరావు , సత్యసాయి అన్నారు.విశ్వశాంతి విద్యాలయంలో శనివారం విద్యార్థులకు శారీరక ఆరోగ్యం (ఫిట్నెస్) పై వీరు అవగాహన కల్పించారు. కొన్ని వ్యాయామాలు వారు చేస్తూ విద్యార్థులచే చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనేక ఆరోగ్య సమస్యలకు వ్యాయామం పరిష్కారం చూపుతుందన్నారు. మానసిక ఆరోగ్యం అనేది శారీరక ఆరోగ్యంతో ముడిపడి ఉందన్నారు. సరైన నిద్ర, పౌష్టికాహారం తో కూడిన వ్యాయామం అవసరమన్నారు. ఈ




సందర్భంగా విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుల్ల సత్యనారాయణ వీరిని శాలువాలతో సత్కరించారు.దేహదారిద్య పోటీలో కోటేశ్వరరావు2014, 15 ,16 ,17 ,18 సంవత్సరాల్లో మూడుసార్లు జిల్లా స్థాయిలో, మూడుసార్లు రాష్ట్రస్థాయిలో , రెండుసార్లు విజయవాడలో జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో బహుమతులు సాధించారు.ప్రస్తుతం పర్సనల్ ఫిట్నెస్ ట్రైనర్ గా పనిచేస్తున్నారు. 2019లో సత్తుపల్లిలో కోటి గ్రౌండ్ ఫిట్నెస్ ( %ఎ+ఖీ%) శిక్షణ ప్రారంభించారు.జేవియర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం, శిక్షణ ఇస్తున్నారు. సత్య సాయి కే జి ఎఫ్ లో జూనియర్ ఫిట్నెస్ ట్రైనర్ గా చేస్తున్నారు. విజయవాడలో జరిగిన జోనల్ స్థాయి పోటీలో బహుమతి సాధించారు.

# “విద్యార్థుల ఆత్మబలిదానాలకు చలించి సోనియమ్మ తెలంగాణ ఇచ్చారు”చీళ్ళ

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 30.** కేసీఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందని, ఆయనే కర్త కర్మ క్రియ అంటూ,” దీక్ష దివాస్” పేరుతో బి.ఆర్.ఎస్ తెలంగాణ చరిత్ర



వక్రీకరణ కు శ్రీకారం చుట్టిందని సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకులు చీళ్ళ నాగేశ్వరరావు, పసల ఏడుకొండలు ఒక ప్రకటనలో ఆరోపించారు. యువత, విద్యార్థి ,నిరుద్యోగుల ఆత్మబలిదానాలతో చలి0చిన “”””సోనియా గాంధీ””” “తెలంగాణ ఇచ్చిందన్నది, జగమెరిగిన సత్యమని వారు అన్నారు. 1250 మంది తెలంగాణ అమరవీరుల బలిదదానాలు ముందు కేసీఆర్ దీక్ష ఎంత అని వారు ప్రశ్నించారు .పొలిటికల్ జే.ఏ.సీ ఏర్పాటు, చేసి సకల జనులు పోరాటం, తెలంగాణ పోరాటంలో కిలక అంశాలను, ప్రొఫెసర్ జయశంకర్ సార్, ప్రొఫెసర్ కోదండరాం, జానారెడ్డి తదితరులు పాత్ర ఎలాంటిదో, కే.సి.ఆర్ పాత్ర కూడా అంతేనని అందరికీ తెలిసిన విషయమేనని, తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ఓటింగ్ జరిగినప్పుడు కేసీఆర్ ఎక్కడున్నడో ప్రజలకు ఇప్పటికైనా చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణ ఏర్పాటు అన0తర0 కె.సి.ర్ ఫామిలీ తో సోనియాను కలిసి అబిన0ది0చి0ది నిజ0 కాదా?అసెంబ్లీ లో తెలంగాణ ఇచ్చినదుకు సోనియా గాంధీ కి సభసాక్షిగా కృతజ్ఞతలు తెలిపినమాట వాస్తవం కాదా అనివారన్నారు

# ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో తరగతుల బహిష్కరణ




**నేరేడుచర్ల :( మన ప్రజా ప్రతి నిధి దినపత్రిక )**ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థినీ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం కొందరు ప్రాణాలు కోల్పోవడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులు బహిష్కరించారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు కొమ్రరాజు వెంకట్ మాట్లాడుతూ.... ప్రభుత్వం నిద్రావస్థలో ఉండటం వల్లనే ఇటీవల కాలంలో వరుస ఫుడ్ పాయిజన్ కేసు నమోదు అవుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు హెడ్మాస్టర్లు నైతిక బాధ్యత వహించాలని, ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు అకాల మరణం చెందడానికి ప్రభుత్వం కారణం కావడం దుర్మార్గమని, ఒక సంఘటన వెంటనే ప్రభుత్వం అప్రమత్తమైతే మిగిలిన వారి ప్రాణాలు కాపాడుకోగలిగే వారమని, బాధ్యతారాహిత్యమైన పత్రికా ప్రకటనలు చేసి చేతులు దులుపుకుంటే పరిస్థితులు ఇలాగే ఉంటాయని ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక ఆఫీసర్ ను నియమించి నిరంతరం ఆ నియోజకవర్గంలో ఉండే గురుకుల పాఠశాలలను కస్తూర్బా పాఠశాల లను ప్రభుత్వ వసతి గృహాలను విద్యార్థుల ఆహారాన్ని నిరంతరం తనిఖీ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నిఖిల్ జయంత్ రాహుల్ సాయి కృష్ణ భరత్ వివేక్ శివ నాగరాజు పాల్గొన్నారు

# పదవీ విరమణ ది ఉద్యోగులకు ఘన సన్మానం...

### -ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 30.**సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో సుమారు 34 సం.లుగా విధులు నిర్వహిస్తూ శనివారం రోజున పదవి విరమణ చేయుచున్న మహమ్మద్ అఫ్జల్ ( ఈ పి ఆపరేటర్ ), ఆర్.కృష్ణం రాజు ( సర్వే మజ్దూర్ ), ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఇంచార్జ్ ఫిట్ సెక్రటరీ ఐ.వి రెడ్డి ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని అభినందన జ్ఞాపికను అందజేసి పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఫ్జల్ , కృష్ణంరాజు గత 34 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో నియామకమై రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు అఫ్జల్ , కృష్ణంరాజు అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కమిటీ నాయకులు జె.రాజేశ్వరరావు , బ్రాంచ్ నాయకులు కాసర్ల సమ్మయ్య , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సురేష్ , అశోక్ , రామస్వామి , చంద్రశేఖర్ , తిరుమలరావు , చాంద్ , మురళి , రాజశేఖర్ , బాలకృష్ణ , రఫీ , కుమారస్వామి , శ్రీనివాసరావు , రాము , కాల్వల శ్రీనివాస్ , సత్యనారాయణ , భూక్య రమేష్ , మోహన్ రావు , కట్ట కృష్ణ , కాజా , రమేష్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిపల్లి లో ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శనలు ఇస్తున్న సాంస్కృతిక సారథి ప్రతినిధులు



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్...** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో చేపట్టిన అభివృద్ధి పథకాలపై సాంస్కృతిక సారధి కళాకారులు శనివారం రోజు తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ప్రదర్శనలు ఇచ్చారు. గ్రామంలోని ప్రధాన కూడలల్లో ప్రజలను ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో కొండపాక కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బ్రహ్మం, బాలకృష్ణ చారి, నాగరాజు తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కళా ప్రదర్శనలో సాంస్కృతిక సారధి కళాకారులు పిల్లుట్ల శ్యాంసుందర్, సన్వాల కనకయ్య, ప్రకాష్, హరి ప్రసాద్, బిక్షపతి, కొమ్ము రవీందర్, రవి, కొమ్ము ఎల్లం, తిరుమలయ్య, భార్గవి తదితరులు పాల్గొన్నారు

# రైతు పండుగ లైవ్ టెలికాస్ట్ ను చుసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 30,**
మెదక్ జిల్లా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ నాయకులకు,కార్యకర్తలు,రైతులతో,అధికారులు తో కలిసి చేగుంట రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో లైవ్ టెలికాస్ట్ ద్వారా రైతు పండుగ ఉత్సవాల చూడడం జరిగింది, ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారులు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, దుబ్బాక యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్,మ్యాకల పరమేష్,వివిధ గ్రామాల రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ పర్యటించిన ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్







**మన ప్రజా ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్/30/** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పర్యటించారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ వార్డులోని మురికికాలువలు, విద్యుత్ స్తంభాలు మరియు ఇతర సమస్యలను నారాయణఖేడ్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు వార్డ్ అధికారులతో కలిసి పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మోహీద్ పటేల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం ప్రధాన కార్యదర్శి మజర్, అహద్ పటేల్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వార్డ్ అధికారులు పండారి, నయోమ్, వినయ్, కాలనీ వాసులు ఖుదూస్ పాల్గొన్నారు.

# ఫెంగాల్ తుఫాను లో కుడా ఎన్టీఆర్ భరోసా పించను పంపిణీ....

**మనప్రజాప్రతినిధి,,//ఏర్పేడు మండలం.....**పింఛను సొమ్ముతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనంద భాష్పాలు:ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిఎన్టీఆర్ భరోసా పథకంలో పింఛన్ సొమ్ము ఒకరోజు ముందుగా అందుకున్న లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందభాష్పాలు చూడడం తనకు ఆనందదాయకంగా ఉన్నట్టు తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం రాజీవ్ నగర్ నందు ఆయన పలువురు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా పింఛన్ సొమ్మును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఫెంగాల్ తుఫాను కారణంగా వర్షాలు ఉధృతంగా కురుస్తున్నా కుడా లబ్ధిదారులకు పించను పంపిణీ చెయ్యడం ద్వారా వారి కళ్లలో ఆనందం చుడడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారులి. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్లో సామాజిక భద్రత పింఛను పథకాన్ని ప్రవేశపెట్టింది టిడిపి ప్రభుత్వమేనన్నారు. ఇందులో భాగంగానే దివంగత ఎన్టీఆర్ ముఖ్యమంత్రి హయంలో నెలకు 35 రూపాయలు పింఛను అందించగా చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే 75 రూపాయలకు పెంచడం జరిగింది అన్నారు. అయితే 2004 ఎన్నికల ప్రచారంలో పింఛను రెండు వందల రూపాయలు చేస్తామని హామీ ఇచ్చిన వైఎస్ఆర్ అధికారంలోకి రాగానే 25 రూపాయలు మాత్రమే పెంచినట్టు ఆయన గుర్తు చేశారు. కానీ 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం తర్వాత పింఛను 1000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు.పాదయాత్ర నేపథ్యంలో పెన్షన్లను 3000 కు పెంచుతానని వైసీపీ మేనిఫెస్టోలో పేర్కొన్న అధికారంలోకి రాగానే ఏడాదికి 250 రూపాయలు పెంచి మోసం చేసినట్టు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం కాగానే ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఏకంగా మూడు వేల రూపాయల నుంచి నాలుగు వేల రూపాయలకు పింఛన్ సొమ్ము పెంచినట్టు ఆయన చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఒడుదుడుగులుగా ఉన్న పేదల సంక్షేమం అమలు విషయంలో టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్ము అందించడంతోపాటు వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతోందని తెలిపారు. ఇదే కాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని దసలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు.గత ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగినట్టు ఆయన ఆరోపించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయగలరు


### మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి,వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కమిషనర్ భాస్కర్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర నాగారం** మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం పురపాలక సంఘ కార్యాలయం నందు గౌరవ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి అధ్యక్షతన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్యం పనులకు మరియు అర్బన్ డే లో బాగంగా 1 డిసెంబర్ 2024 నుండి 9 డిసెంబర్ 2024 వరకు రోజువారీ కార్యక్రమాలను విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు
### జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** మేడ్చల్ జిల్లా , జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సర్వే నెంబర్ 706 లో 20 ఎకరాల భూమిని కేటాయించి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఎస్సీ , ఎస్టి, బిసి , మైనార్టీ మరియు జనరల్ సొసైటీస్ కి మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి , మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ .జవహర్ నగర్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మేయర్ శాంతి కోటేష్ గౌడ్,కార్పొరేటర్లు రాజ్ కుమార్, శారద మనోధర్ రెడ్డి, పల్లపు రవి, కుతాడి సాయి, కుతాడు శ్రీకాంత్, ప్రేమల శ్రీనివాస్, గొడుగు వేణు , జమాల్పూర్ నవీన్, కృష్ణ గౌడ్, లావణ్య సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్,కోఆప్షన్ శ్వేతా ముఖేష్ , సీనియర్ నాయకులు శంకర్ గౌడ్ , సదానంద్ పాల్గొన్నారు..

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

### తంగళ్ళపల్లి ఎస్ఐ బి రామ్మోహన్



**మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల తేదీ, 30 ,నవంబర్**
రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో ని పలు గ్రామాలలో దాబాలు, హెూటళ్లలో చట్ట వ్యతిరేకంగా సెట్టింగులు పెట్టి మద్యం అమ్ముతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న
1. అంబటి రాములు %ం/శీ% రంగయ్య, గ్రామం సారంపల్లి
2. చంద్రగిరి అనిల్ %ం/శీ% నరసయ్య, గ్రామం నేరెళ్ల
3. నందగిరి దేవయ్య %ం/శీ% చెన్నయ్య గ్రామం ఓబులాపూర్

అనువారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద సుమారు 12 వేల రూపాయల విలువగల మద్యన్ని స్వాధీనం చేసుకొని పై వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినది.
మండలంలోని ఇలాంటి దాబాలు, హెూటల్లల్లో అక్రమంగా సిట్టింగ్లు పెట్టి మద్యం విక్రయించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని - తంగళ్ళపల్లి ఎస్సై బి.రామ్మోహన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు

# పంట పొలాలలో విద్యుత్ తీగలు పడక...



**మన ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం..** ఏర్పేడు మండలంలోని కొత్త వీరాపురం అరుంధతి వాడ సమీపంలో గత రెండు నెలల క్రితం ఇసుకాసురుల చెరలో పడి ధ్వంసమైన విద్యుత్ స్తంభం నేలను తాకిన విద్యుత్ తీగలు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకు వెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో స్తంభం ధ్వంసం అయ్యి విద్యుత్ తీగలు పంట పొలాల్లో వేలాడుతూ రైతులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి సంబంధించిన ఏ అధికారి కానీ కన్నెత్తి చూసిన పాపాన పోలేదు స్తంభం ఏర్పాటు చేశారు కానీ కనెక్షన్ ఇవ్వడం మరిచారు రైతులు వ్యవసాయం చేయు సమయంలో ఇలా నిర్లక్ష్యంగా కరెంట్ తీగలను పంట పొలాల్లో వదిలివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వెంటనే అధికారులు స్పందించి రైతులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా విద్యుత్ తీగలను స్తంభానికి అమర్చే కార్యక్రమం చేపట్టాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు